591) మోహన

ప॥ విన్నపము సేయుమనె వేడుకతో నీకు మమ్మ్మ । చెన్ను మీరి నట్టాయింతి చెలులము సుమ్మీ ॥

చ॥ చిత్తమురా నీకు నాకె సేవలు సేయనేరుచు । మొత్తముగా బాదాలకు మొక్కనేరుచు ।
పొత్తుకు దీసి నిన్ను పొగడగ నేరుచు । ఇత్తలనేమి సేసేవు ఇంటికి రారాదా ॥

చ। ఇచ్చకము సేసి నిన్ను నియ్యకొలుప నేరుచు । నచ్చుదీర నీతోను నవ్వనేరుచు ।
పచ్చిసేతలకు నిన్ను పనిగొని నేరుచు । ఇచ్చితిని చనవులు యింటికి ర్రాదా ॥

చ॥ అలమేలు మంగ యీాకె అంకె గూడగ నేరుచు । పొలతి శ్రీవేంకటేశ భోగించ నేర్చు ।
అలరితి రింతలోనె ఆకె నీవు నిద్దరును । యెలమితో నిట్లానే యింటికి రారాదా ॥